Print and Electronic Media coverage on 30-05-2022 Visakhapatnam Port Authority Review by Hon'ble Minister of Ports, Shipping & Waterways and AYUSH, Shri Sarbananda Sonowal Garu at Hotel Novotel.

## కేంద్ర మంత్రి సర్బానందకు

# ఘన స్వాగతం



గాజువాక,మే30(ప్రభ న్యూస్): కేంద్ర బీజేపీ ప్రభుత్వ ఓడ రేవులు షిప్పింగ్, మరియు జలమార్గాల శాఖా మంత్రి సర్బానంద సోనోవాల రెండు రోజులు పర్యటన నిమిత్తం విశాఖ వచ్చారు.విశాఖ విమానాశ్రయంలో సోమవారం ఘనంగా స్వాగతం పలికిన బీజేపీ గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఎన్.ఎఫ్ డిబి మెంబరు సిరసపల్లి నూకరాజు. లో ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు గూటూరు శంకరరావు, రోహిణి,జిలకర్ర భువనేశ్వరి, పుష్పలత,కట్టా పద్మ, గీతాసింగ్, నాగేశ్వరరావు రాజశేఖర్, బాల రాజేశ్వరరావు, పరశురామరాజు పాల్గొన్నారు.

**బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యం :- దేశ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు**

**ఎంవీపీ కాలనీ:** గత కొంత కాలంగా కాంగ్రెస్ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నిందని, ప్రధాన మంత్రి మోదీ పాలనలో సుస్థిర పాలన సాధ్యమని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖామంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. బీజేపీ నాయకులు పార్టీ శ్రేణులు ఆత్మీయ కలయిక సందర్భంగా లాసన్స్ బే కాలనీలో గల బీజేపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోది పాలన ప్రజలు మెచ్చుకుంటున్నారని అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో శక్తివంతంగా తయారు చేస్తున్నారని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా 165 పథకాలు ప్రవేశపెట్టారని, పథకాలు అమలయ్యేలా కృషి చేశారని అన్నారు. వచ్చే నెలలో ప్రధానమంత్రి పర్యటన విశాఖలో ఉంటుందని పోర్టు కళావానిలో ప్రసంగం ఉంటుందని ముఖ్యంగా రైతాంగానికి సంబంధించిన అంశాలు వుంటాయని, రైతులకు లబ్ధిచూరే పథకాలు గురుంచి మాట్లాడతారని అన్నారు. అదే విధంగా బీజేపీ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా వచ్చే నెల 6, 7 తేదీల్లో నగరంలో పర్యటన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు, బీజేపీ నగర అధ్యక్షుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రికి ఘనస్వాగతం పలికిన బీజేపి నేతలు కెఎన్ఆర్, నూకరాజు



**గాజువాక, మే 30, ప్రభాతవార్త**

కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ జలమార్గాల మంత్రి సరబానంద సోనోవాల రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖ వచ్చారు. ఆయనకు విశాఖ విమానాశ్రయంలో గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, ఎన్ఎఫ్డీబీ డైరక్టర్ సిరసపల్లి నూకరాజు ఘనస్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి 8సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బీజేపి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కేంద్ర మంత్రులు ఎంపీలు మే 30వ తీదీ నుండి జూన్ నెల 14వ తేదీ వరుకు పర్యటించి కేంద్ర సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి లబ్దిదారులతో నేరుగా సమావేశమై ప్రజలకు అవగాహన కల్పిస్తారని అందులో భాగంగా మాజీ అస్సాం సీఎం కేంద్ర ఓడరేవుల షిప్పింగ్ జలమార్గాల మంత్రి సరబానంద సోనోవాల్ వచ్చారని అన్నారు. నాయకులు గూటూరు శంకర్‌రావు, రోహిని, జిలకర్ర భువనేశ్వరి, పుష్పలత, కట్టా పద్మ, గీతాసింగ్, నాగేశ్వరరావు, రాజశేఖర్, జిసి నాయుడు, బాల, రాజేశ్వరరావు, పరుశురామరాజు పాల్గొన్నారు.

# Ports minister for Vizag Cruise Terminal by 2023

V. KAMALAKARA RAO | DC
VISAKHAPATNAM, MAY 30

Union minister of ports, shipping and waterways, Sarbananda Sonowal, on Monday reviewed the progress of various projects at the Visakhapatnam Port.

The total investment cost for the projects being implemented by the port is around ₹1,446 crore. The minister, on a two-day visit, directed the port management to complete the Cruise Terminal here on a priority basis, saying it is the nation's prestigious project.

Development of the terminal with an investment of ₹ 53 crore will see the installation of both the terminal building and the berth. The project is expected to be commissioned by April 2023, the minister was told.

Some of the projects that were taken up for discussion with the minister were the OR-1 and OR-2 capacity augmentation project with an investment of ₹167crore. It is expected to be ready by September 30 next year. One berth OR-3 was ready and made operational.

Another project is the fire-fighting system at OR-1 and OR-2 to handle bigger vessels. The project involves an investment of ₹28 crore. The project will be operational by October, 2022.

Page 2: Minister seeks views on port performance

# Shipping minister directs VPA to expedite port works

HANS NEWS SERVICE
VISAKHAPATNAM




Union Minister Sarbananda Sonowal speaking at a press conference in Visakhapatnam on Monday

MINISTER of ports, shipping and waterways Sarbandnada Sonowal directed the Visakhapatnam Port Authority officials to complete the works related to cruise terminal, covered storage sheds and modernisation of the fishing harbour on a war footing.

As a part of his two-day visit to Visakhapatnam, he visited the port on Monday and reviewed the progress of various projects and initiatives taken by the port.

He interacted with the BOT operators, port users and Stevedores Association of the Port and took stock of their issues and suggestions for improving the port performance along VPA Chairman K Rama Mohana Rao.

The Union Minister reviewed the progress of the projects implemented by the port at a cost of Rs 1,446 crore. Some of them include the OR-1 and OR-2 capacity augmentation project with an investment of Rs 167 crore which is expected to be ready by September next.

However, one berth OR-3 was ready and made operational. The firefighting system at OR-1 & OR-2 is being taken by the port to handle bigger size vessels with an investment of Rs 28 crore and will be operational by October. The cruise terminal taken up with an investment of Rs 53 crore will be commissioned by April next.

The port has taken up the modernisation of fishing harbour at a cost of Rs 152 crore. VPA took up the mechanisation of EQ-7 project at an estimated cost of Rs 200.99 crore and is expected to commence its operation by January 2025 with an exclusive mechanised facility for handling fertilizers. Further, the Union minister also met trade unions and noted their demands and suggestions.

# 2035 నాటికి 'సాగర్‌మాల' ప్రాజెక్టులు పూర్తి

కేంద్రమంత్రి శర్బానంద సోనోవాల్



సాగర్‌మాల ప్రాజెక్టుల గురించి వివరిస్తున్న కేంద్రమంత్రి శర్బానంద సోనోవాల్. చిత్రంలో నౌకాశ్రయ ఛైర్మన్ కె.రామమోహనరావు

ఈనాడు, విశాఖపట్నం: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన రూ.6.70 లక్షల కోట్ల విలువైన 'సాగర్‌మాల' ప్రాజెక్టులను 2035 నాటికి పూర్తి చేస్తామని కేంద్ర నౌకాయాన, నౌకాశ్రయాలు, జలమార్గాలు, ఆయుష్ శాఖల మంత్రి శర్బానంద సోనోవాల్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి విశాఖలోని ఓ హోటల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామికాభివృద్ధికి, జలమార్గాల్లో సరకు రవాణాకు అత్యంత అనుకూలంగా ఉండేలా విస్తృతమైన మౌలిక సదుపాయాలు కల్పన ప్రాజెక్టులు 'సాగర్‌మాల'లో వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రూ.99వేల కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రస్తుతం 215 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని గుర్తుచేశారు. భారత ఆర్థిక వ్యవస్థను 5ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికల్ని రూపొందించామని వెల్లడించారు. నౌకాశ్రయాలు అత్యాధునికంగా ఉండేలా తీర్చిదిద్దడంతోపాటు జాతీయ రహదారులు,

రైల్వేలైన్లతోనూ అనుసంధానం జరిగేలా పలు ప్రాజెక్టులు చేపట్టామని వెల్లడించారు. ఏపీలో మరో నౌకాశ్రయం ఏర్పాటుపై డీపీఆర్ రాష్ట్రప్రభుత్వం నుంచి అందలేదని... వస్తే సానుకూలంగా పరిశీలిస్తామని పేర్కొన్నారు. క్రూయిజ్ పర్యాటకానికి విశాఖను అంతర్జాతీయ కేంద్రం(గ్లోబల్ డెస్టినేషన్)గా' మారుస్తామని తెలిపారు. చక్కని పనితీరుతో విశాఖ నౌకాశ్రయం అత్యుత్తమంగా కొనసాగుతోందని ప్రశంసించారు. డీసీఐ ఎండీ, సీఈవో విక్టర్‌పై వచ్చిన ఆరోపణలు గురించి కొందరు మంత్రిని ప్రశ్నించగా ప్రస్తుతం అంతర్గత విచారణ చేస్తున్నామని తెలిపారు. దాని ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో నౌకాశ్రయ ఛైర్మన్ కె.రామమోహనరావు, పలువురు నౌకాశ్రయ అధికారులు పాల్గొన్నారు.

**నౌకాశ్రయ ప్రాజెక్టులపై సమీక్ష:** విశాఖ నౌకాశ్రయంలో రూ.1,446 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు ప్రాజెక్టుల ప్రగతిని కేంద్రమంత్రి సోమవారం సాయంత్రం సమీక్షించారు. రూ.167కోట్లతో చేపట్టిన ఓ.ఆర్. 1, 2 జెట్టీల నిర్మాణం, రూ.28 కోట్లతో ఏర్పాటు చేస్తున్న అధునాతన అగ్నిమాపక వ్యవస్థ, క్రూయిజ్ టెర్మినల్ నిర్మాణం, రూ.288.47కోట్ల వ్యయంతో చేపట్టిన డబ్ల్యు.క్యు. 7, 8 జెట్టీల ఆధునికీకరణ, ఇ.క్యు.-6, ఇ.క్యు-1ఎ జెట్టీలను ఎరువుల రవాణాకు వీలుగా ఆధునికీకరణ, చేపల రేవు ఆధునికీకరణకు చేపట్టిన చర్యలపై అధికారులతో విస్తృత స్థాయిలో చర్చించారు. ఆయా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలన్నారు. సమీక్ష సమావేశంలో నౌకాశ్రయ ఛైర్మన్ కె.రామమోహనరావు పలువురు అధికారులు పాల్గొన్నారు. నగరంలోని ఓ హోటల్లో రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమర్‌నాథ్‌తో ఆయన పారిశ్రామిక ప్రగతిపై చర్చించారు.



కేంద్రమంత్రిని సన్మానిస్తున్న మంత్రి అమర్‌నాథ్

# క్రూయిజ్ టెర్మినల్ వేగంగా పూర్తిచేయాలి

## కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్



సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో మొదటి క్రూయిజ్ టెర్మినల్ నిర్మాణాన్ని, కవర్డ్ స్టోరేజి యార్డులు, ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణాశాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ అధికారుల్ని ఆదేశించారు. రెండు రోజుల పర్యటనకు విశాఖ వచ్చిన ఆయన సోమవారం విశాఖపట్నం పోర్టు అథారిటీని సందర్శించారు. అభివృద్ధి పనులు, సరుకు రవాణా, పోర్టు అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై పోర్టు చైర్మన్ రామ్మోహన్‌రావు, అధికారులతో సమీక్షించారు. పోర్టులో సుమారు రూ.1,446 కోట్ల వ్యయంతో జరుగుతున్న ప్రాజెక్టుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**'డ్రెడ్జింగ్' వివాదంపై అంతర్గత విచారణ**

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ)లో ఎండీ విక్టర్ నియామకానికి సంబంధించిన వివాదంపై పోర్టు విజిలెన్స్ అధికారుల నేతృత్వంలో అంతర్గత విచారణ జరుగుతోందని కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ మీడియాతో చెప్పారు. గతిశక్తి పథకం ద్వారా ఐదు ట్రిలియన్ల వృద్ధి సాధించడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామన్నారు. సాగరమాల ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని పోర్టుల్ని ఆధునికీకరిస్తున్నట్లు తెలిపారు.

# గ్లోబల్ సిటీగా విశాఖ

## టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

## త్వరలో సీ- క్రూజ్ షిప్పింగ్ ప్రారంభం

## వ్యాపార లావాదేవీల్లో చరిత్ర సృష్టిస్తున్న విశాఖ పోర్ట్

## సాగర మాల ప్రాజెక్టు ద్వారా ఏపీలో పోర్టుల ఆధునీకరణ

## కేంద్ర షిప్పింగ్, జల రవాణా ఆయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్

ప్రభాతవార్త, విశాఖపట్నం




దేశంలో ఒక గ్లోబల్ సిటీగా ఎదుగుతున్న విశాఖపట్నంలో టూరిజం పరంగా అభివృద్ధి చెందేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని కేంద్ర షిప్పింగ్, జల రవాణా ఆయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలోభాగంగా విశాఖ చేరుకున్న ఆయన ఆది, సోమవారం విశాఖ పోర్టులో పర్యటించి పోర్టు కార్యకలాలు, వ్యాపార లావాదేవీలు, వివిధ ప్రాజెక్టుల కింద అమలవుతున్న పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం ఆయన సోమవారం రాత్రి నొవెటెల్ హోటళ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రపంచస్థాయి నగరంగా ఎదుగుతున్న విశాఖలో మిగతా11లో

# గ్లోబల్ సిటీగా విశాఖ

7వపేజీ తరువాయి

పర్యాటకరంగం అభివృద్ధిచెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. త్వరలోనే విశాఖ నుంచి సీ - క్రూజ్ షిప్పింగ్ ను ప్రారంభిస్తున్నామన్నారు. సాగర మాల ప్రాజెక్టు కేంద్ర-రాష్ట్రప్రభుత్వాల సమ్మేళనంతో పనిచేస్తోందని, ఈ ప్రాజెక్టు ద్వారా ఏపీలోని పోర్టులను ఆధునీకీకరిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇండియాలోని పోర్టుల్లో విశాఖ పోర్టు బెస్ట్ పోర్టుగా మారిందని వివరించారు. గతి శక్తి పథకం కింద 5 ట్రిలియన్ల కార్గో హేండలింగ్ చేసిందన్నారు. కార్గో హ్యాండిలింగ్‌లో ఇండియా చాలా వేగంగా వృద్ధి సాధిస్తున్నామన్నారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఎండీ విక్లర్ నియామకం పై చెలరేగిన వివాదంపై అంతర్గత విచారణ జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం విశాఖ పోర్టులో 1446 కోట్ల రూపాయలతో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 167 కోట్ల రూపాయలతో చేపట్టిన ఓఆర్1, ఓఆర్ 2 ప్రాజెక్టుల పనులకు సంబంధించి పనులు జరుగుతున్న తీరుపై ఆయన పోర్టు చైర్మన్, సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రూయిజ్ టెర్మినల్ నిర్మాణం, కవర్డ్ స్టోరేజి యార్డులు, ఫిష్షింగ్ హార్బర్ ఆధునీకీరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆయన పోర్టు అధికారులను ఆదేశించారు.

# విశాఖ.. గ్లోబల్ సిటీ

- ఇండియా పోర్టుల్లో వైజాగ్ బెస్ట్ పోర్టు
- వ్యాపార లావాదేవీల్లో చరిత్ర సృష్టిస్తోంది
- పోర్టు ఆదాయం పెంపునకు చేస్తున్న కృషి భేష్
- వైజాగ్‌ని పర్యాటకంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు
- ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ త్వరితగతిన పూర్తి చేస్తాం
- కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్

సాక్షి, విశాఖపట్నం : మహా విశాఖ నగరం.. గ్లోబల్ సిటీగా అభివృద్ధి చెందుతోందని కేంద్ర షిప్పింగ్, పోర్టులు, జలరవాణా శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ అన్నారు. అంతర్జాతీయ నగరంగా పరిఢవిల్లుతున్న నేపథ్యంలో పర్యాటకంగా వైజాగ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. సోమవారం విశాఖ నగరానికి చేరుకున్న మంత్రి పోర్టులో జరుగుతున్న ప్రాజెక్టుల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పర్యాటక రంగంలో కొత్త ఒరవడి సృష్టించేలా త్వరలోనే విశాఖపట్నం నుంచి సీ -క్రూయిజ్ షిప్పింగ్ ప్రారంభిస్తామని తెలిపారు. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ వ్యాపార లావాదేవీల్లో చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఇండియాలోని పోర్టుల్లో వైజాగ్ బెస్ట్ పోర్ట్ గా మారిందని అభినందించారు. అత్యాధునిక సదుపాయాలతో విశాఖపట్నం పోర్టుని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు పూర్తి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రూ.40 కోట్లతో వివిధ డిజిటల్ కార్యక్రమాలకు మిగతా 2వ పేజీలో ▶



పారిశ్రామిక అభివృద్ధి పనుల గురించి కేంద్రమంత్రి శర్బానందకు వివరిస్తున్న రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్

## రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

పారిశ్రామికంగా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం అందించాలని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కేంద్ర మంత్రి శర్బానందని కోరారు. నగరంలోని ఓ హోటల్‌లో శర్బానందని అమర్‌నాథ్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం రాష్ట్రంలో పారిశ్రామికంగా చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న పోర్టుల అభివృద్ధికి సహకారం అందించాలని వాటికి సంబంధించిన వివరాలను శర్బానందకు అందజేశారు.

# విశాఖ.. గ్లోబల్ సిటీ

▶1వ పేజీ తరువాయి

పోర్టు శ్రీకారం చుట్టడం శుభపరిణామమన్నారు. 2023 జూలై నాటికి ఇంటిలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్‌ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.167 కోట్లతో చేపట్టిన ఓఆర్-1, ఓఆర్-2 ప్రాజెక్టుల విస్తరణ పనులు 2023 సెప్టెంబర్ నాటికి పూర్తవుతాయని తెలిపారు. రూ.28 కోట్లతో ఓఆర్-1, ఓఆర్-2 బెర్త్‌లపై అగ్నిమాపక వ్యవస్థతో పాటు భారీ షిప్‌లను హ్యాండిల్ చేసేందుకు అనుగుణంగా విస్తరణ పనులను ఈ ఏడాది అక్టోబర్ నాటికి, రూ. 288.47 కోట్లతో డబ్ల్యూ క్యూ 7,8 బెర్త్‌ల ఆధునికీకరణ పనులను జనవరి 2025 నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారు. ఎరువుల్ని హ్యాండిల్ చేసేందుకు రూ.100 కోట్లతో ఆధునికీకరిస్తున్న ఈక్యూ-6 బెర్తు పనులు కూడా పూర్తికానున్నాయన్నారు. రూ.152 కోట్లతో మత్స్యకారులకు ఉపయుక్తమయ్యే విధంగా ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరించే పనులకు వీలైనంత త్వరగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. రెండేళ్ల కాలంలో పోర్టు ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు పోర్టు చైర్మన్ రామ్మోహన్‌రావు చేపడుతున్న అభివృద్ధి పనుల ప్రణాళికని ఈ సందర్భంగా కేంద్రమంత్రి ప్రశంసించారు. మీడియా సమావేశం అనంతరం పోర్టులోని బీవోటీ ఆపరేటర్లు, పీపీపీ ఆపరేటర్లు, పోర్టు యూజర్స్, స్టివెడోర్ అసోసియేషన్, పోర్టు ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్ ప్రతినిధులతో శర్బానంద సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పోర్టులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలన్నారు.

# ప్రపంచంలోనే అత్యుత్తమ పోర్టుగా విశాఖ

- గతిశక్తి పథకం ద్వారా 5 ట్రిలియన్‌ల కార్గో హ్యాండ్లింగ్
- ఏపీలో పోర్టుల నిర్మాణానికి సంపూర్ణ సహకారం
- కేంద్ర షిప్పింగ్, జలరవాణాశాఖ మంత్రి సర్బానంద్




**విశాఖపట్నం,ప్రభన్యూస్ బ్యూరో:** విశాఖపోర్టు ట్రస్టు వ్యాపార లావాదేవీల్లో సరికొత్త చరిత్ర సృష్టిస్తుందని కేంద్ర షిప్పింగ్, జలరవాణా, ఆయుష్‌శాఖామంత్రి సర్బానంద్ సోనోవాల్ అన్నారు. సోమవారం రాత్రి ఇక్కడ నొవోటల్ హోటల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కేంద్రమంత్రి పలు అంశాలకు సంబంధించి మాట్లాడారు. ప్రపంచంలోనే విశాఖ పోర్టు ట్రస్టు అత్యుత్తమ పోర్టుగా మారిందన్నారు. దేశ వ్యాప్తంగా గతిశక్తి పథకం కింద 5 ట్రిలియన్‌ల కార్గో హ్యాండ్లింగ్ జరుగుతుందని భారత్‌లో చాలా వేగంగా వృద్ధి సాధించడం జరుగుతుందన్నారు. సబ్‌కాసాత్ సబ్‌కావికాస్ నినాదంతో ముందుకు సాగుతున్నామన్నారు. సాగర మాల ప్రాజెక్టు ద్వారా అన్ని పోర్టులను ఆధునీకరిస్తున్నామన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని మార్గాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. సాగర మాల ప్రాజెక్టు అనేది కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సమ్మేళనంతో పనిచేస్తుందన్నారు. ఏపీలో నూతన పోర్టులకు కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. సాగర మాల ప్రాజెక్టులో భాగమే రాష్ట్రాలుతో కలిసి వృద్ధి సాధించడమన్నారు. త్వరలో విశాఖ నుంచి క్రూజ్ షిప్పింగ్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. విశాఖ గ్లోబల్ సిటీగా మారుతున్న నేపథ్యంలో పర్యాటకపరంగా కూడా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అయితే పెరుగుతున్న ప్రయివేటు పోర్టులు పోటీని ఏ విధంగా తట్టుకొని ప్రభుత్వ పోర్టులు నిలబడగలవన్నది పాత్రికేయులు ప్రశ్నించగా ప్రస్తుత తరుణంలో పోటీ తత్వం అత్యవసరమన్నారు. ఏ ప్రాజెక్టులోనైనా పోటీ ఉంటే మరింత మంచిదని అందుకు దీటుగా పనిచేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. ప్రభుత్వపరంగా పోర్టులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ప్రయివేటు పోర్టులకు దీటుగా నిలబడి ప్రభుత్వ పోర్టులను ముందువరుసలో నడిపిస్తామన్నారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఎండి విక్టర్ నియామకం గురించి నెలకొన్న వివాదంలో ప్రస్తుతం అంతర్గత విచారణ సాగుతుందన్నారు. విశాఖ పోర్టు అథారిటీ ఛైర్మన్ కత్రు రామ్మోహనరావు మాట్లాడుతూ విశాఖ పోర్టుకు ప్రభుత్వ పరంగా తగిన సహాయం లభిస్తుందన్నారు. గతంలో కంటే రెట్టించిన ఉత్సాహంతో ఉత్పత్తులు సాధిస్తామన్నారు. రాష్ట్రం ప్రతిపాదించిన ప్రతిపాదనలు కేంద్రం ఈ పాటికే పరిగణలోకి తీసుకుందన్నారు.